క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి కృషి



పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును కలిసిన చంటిబాబు

గూడెంకొత్తవీధి: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు అన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆయన శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అరకు ఎంపీ తనూజరాణి, పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో 15 ఏళ్లుగా ఉన్నానని, తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీడీపీవోగా సుజాత బాధ్యతల స్వీకరణ



రాజవొమ్మంగి: రాజవొమ్మంగి సీడీపీవోగా డి.సుజాత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె విశాఖపట్నం, పెందుర్తిలో గ్రేడ్ -1 సూపర్‌వైజర్‌గా పనిచేస్తు పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఇన్‌చార్జి సీడీపీవో దేవమణి తమ స్థానం కొయ్యూరులో యధావిధిగా విధులో చేరారు. సీడీపీవో సుజాతను కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు.

పశువులకు వ్యాక్సినేషన్



కొత్తసుజనకోటలో పశువులకు వ్యాక్సిన్ చేస్తున్న సిబ్బంది

ముంచంగిపుట్టు: పశువులకు తప్పకుండా రైతులు నులిపురుగుల నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ ఏడీ రాజారవికుమార్ అన్నారు. మండలంలోని సుజనకోట పంచాయతీ కొత్తసుజనకోట గ్రామంలో శుక్రవారం డీవార్మింగ్, వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించి, 42 పశువులకు, 54 మేకలు, గొర్రెలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఏడీ రాజారవికుమార్ మాట్లాడుతూ పశువుల్లో నులిపురుగులు ఉండడం వల్ల అనేక వ్యాధులకు కారణమవుతాయన్నారు. నివారణ టీకాలు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పశుశులశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో వ్యాధులు సోకవని, పశువుల సంరక్షణ కోసం రైతులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది యమున, ధర్మారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియామకానికి వినతి



కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చిన బయటకు వస్తున్న ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి: మండలంలో 31 పాఠశాలలకు ఉపాధ్యాయులు లేరని, వెంటనే నియమించాలని కోరుతూ ఎంపీపీ బోయిన కుమారి శుక్రవారం పాడేరులో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ దినేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలను వివరించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పునఃప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా, పాఠశాలలకు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయని ఎంపీపీ బోయిన కుమారి వివరించారు. తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతి



రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాను అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి పలు సమస్యలపై వినతులు ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన సాధికార సర్వేలో అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం అన్యాయన్నారు. అతి తక్కువ వేతనం పొందుతున్న తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం తొలగించాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటలక్ష్మి, రామరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు..

- నాలుగు దశాబ్దాలుగా అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయం
- సొంత భవనానికి నోచుకోని వైనం

మోక్షమెన్నడో?



దుంబ్రిగుడలోని శిథిలావస్థ అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం



అసంపూర్తిగా నిలిచిన భవనం

దుంబ్రిగుడ: నలభై ఏళ్లు దాటుతున్నా నేటికీ పరాయి పంచన నిర్వహణలో కొనసాగుతోంది. దుంబ్రిగుడ తహసీల్దార్ కార్యాలయం కార్యాలయం ఏర్పడినప్పటి నుంచి సొంత భవనం లేక ఫారెస్ట్ శాఖ వారి అద్దె భవనంలో దుంబ్రిగుడ తహసీల్దార్ కార్యాలయం నిర్వహణ చేస్తున్నారు. గతంలో 1980లో రెవెన్యూ తాలూకా ఆఫీసును ఆర్ అండ్‌బీ క్వార్టర్స్‌లో కొనసాగేది.

తర్వాత ఈ భవనాన్ని ఫారెస్ట్ శాఖ భవనంలో తహసీల్దార్ కార్యాలయంగా ప్రారంభించారు. కాలక్రమేణా తహసీల్దార్ కార్యాలయంగా మార్చారు. ఈ భవనం కింద భాగంలో తహసీల్దార్ కార్యాలయం, పై భాగంలో ఎంపీడీవో కార్యాలయం ఉండేది. అయితే ఎంపీడీవో కార్యాలయం కోసం భవనాన్ని 1995లో నిర్మించడంతో అక్కడికి మారిపోయారు. అయితే తహసీల్దార్ కార్యాలయానికి నేటికి సొంత భవనం లేక అద్దె భవనంలో కొనసాగుతోంది. వసతి సమస్యతో సిబ్బంది, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు చెబుతున్నారు. ఈ శిథిలావస్థ భవనంలో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భవనం పూర్తిగా ఇరుగ్గా మారడంతో కంప్యూటర్లు, రికార్డులు భద్రపరుచుకునే సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారని స్థానికులు



నిరుపయోగంగా జనరేటర్

చెబుతున్నారు. వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యలయానికి వచ్చే గిరిజనులకు తిప్పలు తప్పడం లేదు.

అసంపూర్తిగా భవనం

2016– 2018 మధ్య కాలంలో తహసీల్దార్ కార్యాలయం భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. మొదటి శ్లాబ్ స్థాయి వరకు భవనాన్ని నిర్మించారు. ఆ తరువాత భవనం పనులు నిలిచిపోయాయి. ఏ కారణం వల్ల పనులు అసంపూర్తిగా వదిలేశారనేది తెలియడం లేదని స్థానికులు చెబుతున్నారు. అసంపూర్తిగా వదిలేయండంతో 40 ఏళ్లు దాటిన ఈ అద్దె భవనంలోనే కార్యకలాపాలు నిర్వహించడం కష్టమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం శిథిలావస్థకు చేరిందని, వర్షాలు పడితే కార్యాలయనికి రావడానికి ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఎటువంటి నిలువ నీడ లేకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నామని స్లాబ్ పెచ్చులు ఊడి కిందకు పడుతున్నాయని ఇక్కడ వచ్చే అనేక మంది గిరిజనులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహసీల్దార్ కార్యాలయానికి శాశ్వత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం



నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుని ప్రతిపాదనలు పంపాం. భవనం పనులు నిలిచిపోవడానికి కారణం తెలియదు. ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటాము. ప్రస్తుతం ఉన్న భవనంలో ఇబ్బందులు ఉన్నాయి.

– త్రివేణి, తహసీల్దార్, దుంబ్రిగుడ మండలం

కృష్ణారావు సేవలు మరువలేనివి



కృష్ణారావు దంపతులను సన్మానిస్తున్న డీఎం,బీఎంలు

కొయ్యూరు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలను కనబర్చిన చల్లంగి కృష్ణారావు సేవలు వెలకట్టలేనివని చింతపల్లి జీసీసీ డీఎం బుక్క వెంకటేశ్, కొయ్యూరు, చింతపల్లి జీసీసీ బీఎంలు విజయకుమార్, చల్లంగి సుగునాథం అన్నారు. కొయ్యూరు బ్రాంచ్‌లో సేల్స్‌మన్‌గా పనిచేస్తున్న కృష్ణారావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కొయ్యూరు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు దంపతులను ఘనంగా సన్మానించారు. కృష్ణారావు చేసిన సేవలను పలువురు కొనియాడారు. సొసైటీ యూనియన్ నాయకులు వంజరి గంగరాజు, రంగరాజు, సురబోయిన చిన్నిబాబు, కృష్ణాదేవిపేట సూపర్ బజార్ ఇన్‌చార్జి రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో కమిటీల పనితీరు కీలకం



జోలాపుట్టులో ఎన్నికైన కమిటీకి పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ముంచంగిపుట్టు: గ్రామస్థాయిలో పంచాయతీల కమిటీల పనితీరు కీలకమని వైఎస్సార్‌సీపీ జిల్లా జెసీఎస్ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు అన్నారు. మండలంలోని జోలాపుట్టు, ఏనుగురాయి, బాబుశాల, బంగారుమెట్ట, పనసపుట్టు, దార్రెల, పెదగూడ ప్రాంతాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీల ఎన్నికను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కమిటీలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైఎస్సార్‌సీపీ జెపీఎస్ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కమిటీలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కూటమి నేతలు గ్రామాల్లోకి వస్తే హామీల అమలుపై ప్రశ్నించాలని, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో నేతలు,కార్యకర్తలు కమిటీ సభ్యులు ఏకతాటిపై వచ్చి రానున్న పంచాయితీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు జె.వి.వి.ఎన్.మూర్తి, జయదేవ్, సన్యాసిరావు, తిరుపతిరావు, సోలెమాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, పంచాయతీ స్థాయి వైఎస్సార్‌సీపీ నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి పుష్పార్చన



పూజల్లో పాల్గొన్న భక్తులు

కె.కోటపాడు : కె.కోటపాడులోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి గులాబీ పువ్వులతో శుక్రవారం అర్చన చేశారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం కావడంతో గులాబి పువ్వులతో అర్చకులు ఈ పుష్పార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల రాంబాబు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గౌరీ పరమేశ్వరుల ఆలయంలో కుంకుమ పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో హోమం

మునగపాక: మండలంలోని తిమ్మరాజుపేటలో శుక్రవారం సుదర్శన నారసింహ హోమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కాకినాడకు చెందిన శ్రీ రంగ రామానుజ జీయర్‌స్వామి ఆశ్రమ వేద పండితులు శ్రీమాన్ విష్ణు, మాధవన్, శ్రీధర్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శరగడం రామేశ్వరరావు, కార్యదర్శి గొట్టిముక్కల ఆనంద బీహారీలాల్, మాజీ ఎంపీ ఆడారి మంజు, సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి, అబ్బాయినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలు పటిష్టంగా అమలుచేయాలి

దుంబ్రిగుడ: మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ, నాయకులు శుక్రవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆదివాసీ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గిరిజన చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలుచేయాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలను ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు, నాయకులు రామ్మూర్తి, ప్రసాద్, మహాదేవ్. సురేషకుమార్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పింఛన్లు అందజేయాలి



బూరుగుబందలో పింఛన్ పంపిణీ పరిశీలిస్తున్న పీవో సింహాచలం

రంపచోడవరం/అరకులోయ టౌన్/ గంగవరం: బూరుగుబంద, తాటివాడ గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో పింఛన్లు అందజేయాలని సిబ్బందికి సూచించారు. డీఎంఓ జ్ఞానశ్రీ, ఏఎంఓ శ్రీనివాసరాజు తదితరులున్నారు. అరకులోయ, గంగవరం ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ జరిగింది.

స్వీయరక్షణపై అవగాహన

కొయ్యూరు: రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు స్వీయరక్షణపై శుక్రవారం సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ కిషోర్‌వర్మ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం మృదుభాషిణి పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి



హెచ్‌ఎం లక్ష్మీతో మాట్లాడుతున్న సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ సత్యనారాయణ, నేతలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–1ను శుక్రవారం సర్పంచ్ సీసా సుభాష్‌చంద్ర, ఎంపీటీసీ సభ్యులు పోటుబోయి సత్యనారాయణ, నేతలు తనిఖీలు చేశారు. విద్యార్థినులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు తక్కువ ఉండడంతో ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని, చాలా మరుగుదొడ్లు పాడైపోవడం నిరుపయోగంగా మారయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హెచ్‌ఎం లక్ష్మీతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్‌చంద్ర, ఎంపీటీసీ సత్యనారాయణ మాట్లాడుతూ బాలికల పాఠశాలలో 371 మంది విద్యానులుండగా కేవలం 9 మరుగుదొడ్లు ఉండడంతో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు స్పందించి మరుగుదొడ్ల సమస్యను వెంటనే తీర్చాలని వారు కోరారు. బీఎస్పీ జిల్లా నేత మాధవరావు, విశ్వనాథం పడాల్, గ్రామ పెద్ద ప్రసాదరావుపడాల్, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో బాబూరావుపడాల్

జి.మాడుగుల: మండలంలో గల పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల విద్యాభివృద్ధికి దృష్టి సారించాలని ఎంఈవో సీహెచ్.బాబూరావుపడాల్ తెలిపారు. మండలంలో గెమ్మెలి పంచాయతీ మద్దులబంద గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల చదువులో సామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు మరింత సామార్థ్యాలను మెరుగుపర్చాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. నూతనంగా నిర్మించనున్న పాఠశాల భవనాన్ని గూర్చి గ్రామస్తులతో చర్చించారు. మద్దలబంద గ్రామంలో గ్రామస్తుల అంగీకారంతో పాఠశాలకు భవన నిర్మాణ పనులు ఈ నెల 20న ప్రారంభంకానున్నట్టు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుడు రామకృష్ణ, సీఆర్‌పీ పాల్గొన్నారు.

సీపీఐ సభలపై ప్రచారం

కొయ్యూరు: క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. అంతాడ పంచాయతీ మునసలలో శుక్రవారం పార్టీ నాయకులు ఉల్లి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 16, 17న రంపచోడవరంలో జరిగే జిల్లా మహసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు దేముడు, సూరిబాబు, నారాజీ, మల్లేశ్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



గర్భిణులకు పోషకాహార కిట్లను అందజేస్తున్న ఎంపీపీ అప్పలరాజు, సీడీపీవో బాలదేవి



ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, మహిళలు

జి.మాడుగుల: తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ లంబోరి అప్పలరాజు, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్.బాలదేవి తెలిపారు. మండల కేంద్రంలో రామాలయం వీధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు అందించే పోషకాహారం, తల్లులు తీసుకోవల్సిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కల్పించారు. ఎంపీటీసీ ఈశ్వరరావు, గ్రామ పెద్దలు మత్స్యరాజు, వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు పెట్టడం ఎంతో ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. మండలంలోన జర్జుల పంచాయతీ బలడ, కొత్తసింధిపుట్టు, శిరగంపుట్టు గ్రామాల్లో శుక్రవారం తల్లిపాలు వారోత్సవాలను అంగన్‌వాడీలు నిర్వహించారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులతో ర్యాలీ నిర్వహించి, తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచుతాయని సూపర్‌వైజర్ రాజేశ్వరి చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



రాజుపాకలలో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో శ్రీదేవి

చింతపల్లి: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలతోనే సురక్షిత ఆరోగ్యం పొందే అవకాశం ఉంటుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సీహెచ్.శ్రీదేవి అన్నారు. పెదబరడ పంచాయతీ పరిధిలోని రాజుపాకలు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత తొందరగా తల్లిపాలు పట్టించాలన్నారు.బాలింతలు తీసుకోవలసిన ఆహార పదార్థాలు, జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. బిడ్డలు పెరుగుదలలో ఎటువంటి రుగ్మతలను గుర్తించినా వెంటనే వైద్య సిబ్బంది సలహాలను పాటించాలన్నారు. సెక్టర్ సూపర్‌వైజర్ గౌరీ, అంగన్‌వాడి కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



సీతపల్లి గుడి చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మీ, బోర్డు సభ్యులు

రంపచోడవరం: సీతపల్లి బాపనమ్మ దేవస్థానం చైర్‌పర్సన్‌గా కారు లక్ష్మి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌డీఏ భాగస్వామ్యంలో భాగంగా సీతపల్లి గుడి చైర్మన్ పదవీని బిజెపీకి కేటాయించారు. ఈ మేరకు నియామకై చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేసిన కారు లక్ష్మిని ఎస్టీ కమీషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి, బిజెపీ నాయకుడు సీతారామన్నదొర(ఢిల్లీబాబు), నాయకుడు బుల్లికొండలదొరలు అభినందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎస్టీ కమీషన్ చైర్మన్ అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన



కొల్లాపుట్టు, కొర్రాయి గ్రామస్తులతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, నాయకులు



బారమసిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు అనిల్, సర్పంచ్‌లు, నాయకులు

దుంబ్రిగుడ: మండలంలోని కొల్లాపుట్టు, కొర్రాయి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో కొల్లాపుట్టులో జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీ లలిత, కితలంగి, కొర్రా పంచాయతీల్లో ఎంపీపీ బాక ఈశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పరశురామ్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. కూటమి ప్రభుత్వ పాలన 14 నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు అందాయా లేదా అని గ్రామస్తులను అడగ్గా, స్థానికులు ఎటువంటి పథకాలు మంజూరు కాలేదని జవాబు ఇచ్చారు. ఎంపీపీ ఈశ్వరి, వైస్ ఎంపీపీ లలిత ఇతరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తోందన్నారు. కూటమి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. చంద్రబాబు పాలనతో మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవాలని వాటిని ప్రదర్శించారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందర్‌రావు, లలిత, కితలంగి, కొర్ర, కొల్లపుట్టు, గుంటసీమల పంచాయతీల సర్పంచ్‌లు సుబ్బరావు, అర్జున్, రామ్మూర్తి, గుమ్మ నాగేశ్వరరావు, మండల పార్టీ మహిళ విభాగ అధ్యక్షురాలు బంగురు శాంతి, ఉపాధ్యాక్షుడు ఎ.గణపతి, పోతంగి వైస్ సర్పంచ్ శెట్టి జగ్గునాయుడు, మండల పార్టీ కార్యదర్శి మఠం శంకర్, నాయకులు నరసింగరావు, విజయదశమి తదితరులు పాల్గొన్నారు.



జర్జులలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుకుంపేట: మండలంలోని బారమసి, తాడిపుట్టు, మట్టుజోరు, తీగలవలస, తడిగిరి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. మోసపూరిత హామీలతో చంద్రబాబు చేస్తున్న పాలనను ప్రజలు గమనిస్తున్నారని త్వరలో బుద్ధి చెబుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు చేస్తున్న మోసాలను క్యూఆర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాకరి వెంకటరావు, సర్పంచ్‌లు రేగం రమేష్, సమిడ వెంకటపూర్ణిమ, సీదరి సాంబ, మురళి, సుబ్బారావు, చిట్టిబాబు, లక్ష్మయ్య, ఎంపిటీసీలు కొర్ర నాగరాజు, కిల్లో సాంబ, మాజి జెడ్పీటీసీ సభ్యురాలు కొర్ర కాసులమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జర్జుల, దారెల పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పార్టీ నాయకులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి,క్యూఆర్ కోడ్ కరపత్రాలను అందించి, కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయిందన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా రెడ్‌బుక్ పాలన సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పథంలో గిరిజన పల్లెలు దుసుకుపోతే, నేడు అన్ని విధాలుగా గిరిజన పల్లెలు కుంటి పడుతున్నాయన్నారు.నాయకులు మూర్తి, సన్యాసిరావు, తిరుపతిరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు ప్రత్యేక కుంకుమ పూజలు



మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్ లోని సంతోషిమాత ఆలయంలో శుక్రవా రం ప్రత్యేక కుంకు మ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల అమ్మతల్లినాయుడు పర్యవేక్షణ లో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. శనివారం ఆలయం వద్ద అమ్మవారి మాల ధారణ జరుగుతుందని అమ్మతల్లినాయుడు తెలిపారు.